విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 07, అక్టోబర్ 2023

ఫ్యాక్టరీలో ఐటీ దాడులతో కలకలం

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని సిమెంట్ నగర్ లోని పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలో తమిళనాడు ఐటి శాఖ అధికారులు దాడులు సోదాలు చేయడంతో కలకలం రేపుతోంది. తమిళనాడు చెందిన జగత్ రక్షక్ సంస్థలకు సంబంధించిన 40 సంస్థలలో ఐటీ శాఖ ఏకకాలంలో గురువారం దాడులు నిర్వహించింది. అందులో భాగంగానే అదే సంస్థ కు చెందిన పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలో కూడా దాడులు యాజమాన్యం ఉలిక్కిపడింది.గత కొంత కాలం గా నిలిచిపోయిన ఫ్యాక్టరీని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో పునరుద్ధరణ చేసి తిరిగి ఫ్యాక్టరీలో సిమెంట్ ఉత్పత్తులను ప్రారంభించి, ఇప్పుడిప్పుడే సాఫీగా జరుగుతుందని అనుకుంటున్న తరుణంలో మూలిగే నక్క పై తాటికాయ పడ్డట్టైంది ఫ్యాక్టరీ పరిస్థితి.ఈ సోదాల్లో ఐటీ అధికారులు 2021 జులై నుండి నేటి వరకు ఫ్యాక్టరీలో సిమెంటు ఉత్పత్తి, లావాదేవీలు, యాజమాన్యపు ఖర్చులు, కార్మికుల జీత భత్యాలు, వారి పీఎఫ్ వంటి వివరాలను ఫ్యాక్టరీ యాజమాన్యం నుండి రాబట్టినట్లు సమాచారం.కాగా ఐటీ సోదాలు జరుగుతున్నా ఫ్యాక్టరీ ఆవరణలోకి ఎవరిని అనుమతించకుండా యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిండం గమనార్హం.

మృతికి నివాళులర్పించిన బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర -బనగానపల్లె : మండల పరిధిలోని బత్తులూరుపాడు గ్రామానికి చెందిన కుమ్మతి రోశిరెడ్డి(ఫర్టిలైజర్స్ షాప్) మాతృమూర్తి వృద్యాపనంతో మరణించారన్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ వారి నివాసం చేరుకొని భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళి మోహన్ రెడ్డి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

డి.వనిపెంటలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రజలందరినీ ఆరో

గ్యంగా ఉంచడమే జగనన్నఆరోగ్య సురక్ష అని సర్పంచ్ రేనాటి బాలీశ్వరరెడ్డి ,ఎంపిపి వీరభద్రుడు, జడ్పిటిసి సభ్యురాలు లక్ష్మీదేవి, మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని డి వనిపెంటగ్రామంలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్యశిభిరం ప్రారంభించారు. తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో మహబూబ్‌దౌలా, మండల విస్తరణ అధికారి సుదర్శన్ రావులపర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని విజయ వంతంగా నిర్వహించారు. ప్రజలకు ప్రత్యేక వైద్యాధికారులు స్త్రీ వ్యాధినిపుణురాలు డాక్టర్ రాధిక జ్యోతి, ఈఎన్‌టి చంద్రశేఖర్ రెడ్డి,స్థానిక వైద్యులు అంజలి, శివప్రసాద్ లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.
పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీలమ్మ,హెల్త్ఎడ్యుకేటర్ రత్నాలు, ఎంపి హెచ్ఓలు వెంకటేశ్వర్లు,సుబ్బరాయుడు, సూపర్ వైజర్ బాలస్వామీ, వైద్య,ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకులను అణచివేస్తే సహించేది లేదు

విశాలాంధ్ర - నంద్యాల: దేశంలో నరేంద్ర మోడీ ఈడీలను అడ్డుపెట్టుకొని, రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పోలీసు వ్యవస్థను చెప్పు చేతుల్లో పెట్టుకుని ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని,దేశంలో, రాష్ట్రంలో మేధావులందరూ ఇలాంటి ప్రజా వ్యతిరేకపాలన అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంత పాలనలను వ్యతిరేకించి ప్రజా స్వామ్య పాలన కొనసాగిం చాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె.రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్‌లు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ అక్టోబర్ 3న ఢిల్లీలో బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ తప్పుడు ఆదేశాల ఆధారంగా ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్, తప్పుడు సమాచారం పోలీసులకిచ్చి బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న జాతీయ ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టుల ఇళ్లపై, శాస్త్రవేత్తల, చరిత్రకారుల, కళాకారుల, ప్రతిపక్ష, వామపక్ష పార్టీల నాయకుల ఇండ్లపై దాడులుచేసి వారిపై క్రూర మైన"ఊపా" చట్టాన్ని ఉపయోగించారని,ఇలాంటి చట్టాలు ప్రజాస్వామ్య వ్యవస్థలో చేయకూడదని, సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పు వెలువ డించి నప్పటికీ, దేశభక్తులపై, ప్రజాతంత్ర, లౌకికవాదులపై, దళిత బహుజన మేధావులపై, వామపక్ష మేధావులపై ప్రయోగించటం భారత రాజ్యాంగ పౌరులకు ఇచ్చిన భావ ప్రకటనకు, పౌర హక్కులు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల ఉల్లంఘనే అన్నారు. రాష్ట్రంలో జగన్, దేశంలో మోడీలాగే సిఐడి, పోలీసులతో రాష్ట్రాన్ని పరిపాలించాలని, శాంతియుత నిరసన ఆందోళన కార్యక్రమాలను ఐపీసీ 144 సెక్షన్, పోలీస్ 30 యాక్ట్ పోలీస్ ముందస్తు నోటీసుల పేరుతో శాశ్వతంగా నిషేధిస్తున్నారని, ప్రశ్నించే గొంతుకలను ఎక్కడికక్కడ అక్రమంగా నిర్బంధించి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు.
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి నిరంకుశ పాలను ప్రజలు, మేధావులు వ్యతిరేకించాలన్నారు.

కరస్పాండెంట్‌కు శిల్పా పరామర్శ

విశాలాంధ్ర- వెలుగోడు: మండల కేంద్రమైన వెలుగోడులోని లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ డా.ఎంఎఫ్.ఇమ్మానియేల్ కుటుంబం ఇటీవల ఆత్మకూరు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి గురువారం వారి ఇంటికెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యపరంగా ఏసహాయం కావాలన్నా చేస్తానన్నారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ జనాబ్ రెడ్డి, షంషీర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి ఐక్యంగా పోరాడుదాం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : సమాజంలో మహిళ యొక్క గౌరవాన్ని హక్కులను సాధించాలంటే మహిళలందరూ ఐక్యంగా సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య

అధ్యక్ష కార్యదర్శులు స్వాతి, ప్రశాంతకుమారిలు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో నవంబర్ 17 18 19 తేదీలలో నంద్యాలలో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు అనంతరం రాష్ట్ర మహాసభల కరపత్రం విడుదల చేసి ప్రభుత్వ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే వెంకట శివుడు మహిళా సమాఖ్య మండల కన్వీనర్ మూర్తి జాబి కొత్తపల్లి మహిళా సమాఖ్య కమిటీ నాయకురాలు నాగమణి గ్రామ కార్యదర్శి లక్ష్మీదేవి నారాయణమ్మ గోదా శివమ్మ జయమ్మ సంతోషమ్మ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో అట్టహాసంగా జివి మాల్ ప్రారంభం

హాజరైన సినీనటి అనసూయ, ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాలలో జివి మాల్ షోరూంను ప్రముఖ యాంకర్, సినీ నటి అనసూయ చేతుల మీదుగా అట్టహసంగా గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నీసా, జివి మాల్ ఎండీ ఉమామహేశ్వరరావు, వాసు, మార్కెటింగ్ మేనేజర్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాలజిల్లా అయ్యాక పేరెన్నికగల బ్రాండెడ్ షో రూంలు తరలివస్తున్నాయన్నారు.అందులో భాగంగానే జివి మాల్‌ను నంద్యాలలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈమాల్‌లో ఎన్నో రకాలు అందరినీ ఆకట్టుకుంటాయన్నారు. జివి మాల్ ఎండి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ వస్త్ర ప్రపంచంలో 75 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో లక్షల మంది హృదయాలను గెలుచుకొని, జివి మాల్‌నంద్యాలలో ప్రారంభించినందుకు తమకెంతో సంతోషంగా ఉందన్నారు. త్వరలో కర్నూలులో కూడా జివి మాల్ ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

కొనసాగుతున్న సామూహిక నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - బనగానపల్లె : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయం లో కమ్మల ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం బిసి జనార్దన్ రెడ్డి సోదరుడు బిసి రామనాద్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి నినాదాలు చేశారు.దీక్షా కార్యక్రమంలో వాణిజ్యవిబాగా చైర్మన్ టంగుటూరి సీనయ్య, రాయలసీమ సలాం, అత్తర్ కలాం, ప్రసాద్, ఇస్మాయిల్ ఖాన్ , నరసింహారెడ్డి, విజయ నాగేశ్వర్ రెడ్డి,కృష్ణ నాయక్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా పార్టీ ఇంచార్జ్‌ని కలిసిన జనసైనికులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కర్నూలు జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ చింత సురేష్‌బాబును జనసేన నియోజకవర్గ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో గల సమస్యలపై అలాగే మండల, నియోజకవర్గ ఇంచార్జిల నియామకం వంటి వాటిపై పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకొని వెళ్ళవలసినది గా కోరడం జరిగిందన్నారు. జనసేన, టిడిపి పొత్తులో భాగంగా టిడిపి తో కలిసి ముందుకు సాగాలని, జనసేన పార్టీ బలోపేతంపై చర్చించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాబుహుస్సేన్, బావికాడి గుర్రప్ప, దూదేకుల బాబు, దేవిడ్, మైలేరు శ్రీరాములు, సజ్జల నాగేంద్ర, చలివెందుల రాజారామ్,అంజి, వరద జగదీష్, అబ్దుల్లాలు పాల్గొన్నారు.

వైద్య చరిత్రలో సువర్ణ అధ్యాయం

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య చరిత్రలో సువర్ణ అధ్యాయమని మండల అధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ అన్నారు. గురువారం మండలంలోని ఇంజేడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఆర్థోపెడిక్ వైద్యులు కిరణ్, జనరల్ సర్జన్ ఎండి శ్రీకాంత్ రెడ్డి, వైద్యాధికారులు వెంకటసుబ్బయ్య, శివలింగమ్మ, వైద్య బృందం 540 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైద్యరంగంలో మార్పులు తీసుకువచ్చి గ్రామీణ స్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రైవేట్ వైద్యశాలకు సంబంధించిన వారు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించే వారన్నారు. కానీ నేడు ప్రభుత్వమే గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తూ ఉందన్నారు.
కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు బుడ్డా చంద్ర మోహన్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ మెంబర్ గజ్జల కృష్ణారెడ్డి, తహశీల్దార్ రవి కుమార్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే అందించడమే జగనన్న సురక్ష

విశాలాంధ్ర - పాములపాడు : గ్రామీణ ప్రజలకు అన్ని పరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్యం అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమమని శాసనసభ్యులు ఆర్థర్ తెలిపారు. గురువారం ఇస్కాలలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణములో వైద్యాధికారి నాగలక్ష్మీదేవి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే,ఆర్డిఓదాసు,ఎంపీపీసరోజినీ వర్ధినియా, తహసీల్దార్ రత్నరాధిక, ఎంపీడీవో గోపికృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడారు. జగనన్న ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు వైద్యం అందించాలని స్పెషలిస్ట్ వైద్యులను తమ గ్రామానికేతెచ్చి వైద్యం అందించాలని 105 రకాల మందులు, ఏడు రకాల రక్తపరీక్షలు అందు బాటులో ఉంచారని తెలిపారు. అనంతరం వైద్యశిబిరంలోని స్టాల్స్‌ను సందర్శించి మందుల కొరత లేకుండా చూసుకోవాలని వైద్యులకు సూచించారు. ఆర్డిఓ దాస్ మాట్లాడుతూ గ్రామస్తులు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు,ఐసిడిఎస్ సూపర్వైజర్ స్టాల్ నందు ఉన్న పోషకాహారం వాటి విలువలను గురించి వివరించారు.304 రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 8 రోగులకు మెరుగైన వైద్యం కోసం కర్నూలు వైద్యశాలకు రెఫర్ చేశారు.60 మందికి కంటి పరీక్షలు చేసి, 4 కంటి శుక్లాల ఆపరేషన్ కొరకు రెఫర్ చేశారు.కార్యక్రమంలో వైద్యులు గులాబ్ షా, మౌనిక, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దీపిక, జనరల్ మెడిసిన్ డాక్టర్ ప్రతాపరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున, సిహెచ్ఓ అన్నమ్మ, టీబీ సూపర్వైజర్ చెరుకు రవికుమార్, సర్పంచు మౌలాలి,పంచాయతీ కార్యదర్శి ఖజా ఎంఎల్ హెచ్ పిలు, హెల్త్ అసిస్టెంట్లు, వైసీపీ నాయకులు నాగిరెడ్డి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం మేము సైతం

విశాలాంధ్ర - చాగలమర్రి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కోసం మేము సైతం అంటూ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉప అధ్యక్షుడు ఎంఎస్ అన్సర్‌భాష కార్యకర్తలతో కలిసి సంతకాల సేకరణ చేపట్టారు.గురువారంస్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయం ఎదుట మెయిన్ బజార్లో మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు చంద్రబాబు కోసం మేము సైతం అంటూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అక్రమంగా జైలుకు పంపారు ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఎన్నో మరుపురాని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు ఆయనకు అభివృద్ధి తప్ప అవినీతి తెలియదన్నారు.న్యాయ వ్యవస్థ ద్వారా ఆయన స్వచ్ఛందంగా నిజాయితీపరులుగా బయటకు వస్తారని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తి నరసింహుడు. వార్డు సభ్యులు మౌలాలి హనీఫ్,ముల్లా అజీమ్, ఖాజా రసూల్, రమేష్, వేణుగోపాల్ రెడ్డి, సుబ్బారావు శెట్టి, హుస్సేన్ పీరా, వలి, మాబులాల్, బషీర్,ఇర్షాద్, టైలర్ భాష, నూర్ భాషా, గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు స్పందన

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండల కేంద్రమైన ఉయ్యాలవాడ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరు కానున్నారన్నారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు కార్యక్రమంలో పాల్గొంటారని, మండలంలోని ప్రజలు స్పందనకు హాజరై ఏమైనా సమస్యలు ఉంటే వినతి పత్రాలను అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని పాత ఎస్సీ కాలనీలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గుడిసె దగ్ధమైన సంఘటనగురువారం చోటు చేసుకుంది.పాత ఎస్సీకాలనీకి చెందిన రాజమ్మకు చెందిన గుడిసె ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదానికి గురైంది.పెద్దఎత్తున మంటలు చెలరేగాయి.క్షణాల్లో మంటలు వేగంగా వ్యాపించి గుడిసె దగ్ధమైంది.స్థానికులు గమనించి మంటలను అదుపు చేసారు.ఈ ప్రమాదంలో ఇంటి లోని వంట సామాగ్రి,నిత్యవసర వస్తువులు,తదితర వస్తుసామాగ్రి దగ్ధమై సుమారు రూ 50 వేల మేర ఆస్థి నష్టం సంభవించింది. విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరారు.

చికిత్స పొందుతున్న వితంతువుకు పించన్

విశాలాంధ్ర - నందికొట్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు వితంతు మహిళ అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతుండగా అక్టోబర్ 5న కావడంతో పింఛన్లు అందజేయడానికి వాలంటరీ పుష్పావతి గురువారం తన సొంత ఖర్చులతో కర్నూలు వెళ్లి పింఛన్ రూ.2,750 అందించారు. ఈసందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతి, కౌన్సిలర్ చిన్నరాజు, మాట్లాడుతూ వైసీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాలంటరీ వ్యవస్థ ద్వారా నిజంగా పింఛన్ అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు.

గర్బిణీలకు సాముహిక శ్రీమంతాలు

విశాలాంధ్ర -చాగలమర్రి : మండలంలోని డి.వని పెంటలో సర్పంచ్ బాలీశ్వర రెడ్డి, ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీలమ్మ ఆధ్వ ర్యంలో గర్బిణీలకు సామూహిక శ్రీమంతాలు గురువారం నిర్వహించారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో భాగంగా 5 మంది గర్బిణీలకు జడ్పిటీసి లక్ష్మీదేవి,తహసీల్దారు సుభద్రమ్మ,వైద్యాధికారులు రాధికజ్యోతి,అంజలి,ఎంఈఓ అనురాధలు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భణీలు అంగన్ వాడీ కేంద్రాలు అందించే పౌష్టిక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో మహబూబ్‌దౌలా, ఈఓఆర్డి సుదర్శన్‌రావు, వైద్యులు చంద్రశేఖర్ రెడ్డి,శివమోహన్,హెల్త్ఎడ్యుకేటర్ రత్నాలు, పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్,అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదల ఆరోగ్యానికి రక్ష

విశాలాంధ్ర- నందికొట్కూరు: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వారి ఆరోగ్యాలను కాపాడే దిశగా జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని జగనన్న సురక్ష పేద ప్రజల ఆరోగ్యలకు రక్షని ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. మండల పరిధిలోని దామగట్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమనికి ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. రోగుల గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజశేఖర్‌బాబు,ఎంపిడిఓ శోభారాణి, సర్పంచ్ మాధవరం సుశీలమ్మ, మాధవరం రత్నం,మాధవరం సంజన్న, మండల అధికారులు,సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని డి.వనిపెంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తహశీల్దారు సుభద్రమ్మ,,ఎంఈఓ అనురాధలు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బోజనం మెనూ ప్రకారం నాణ్యమైనది అందించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మావతి, సిఆర్‌పి ఖాసీం పాల్గొన్నారు.

బాదిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలో జరిగిన గణేష్ నిమజ్జన వేడుకల్లో చంద్ర శేఖర్ రెడ్డి అనే యువకుడు అదుపుతప్పి వకులా నదిలో పడి మృతి చెందడం జరిగింది. దీంతో మృతుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఆళ్లగడ్డ గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా గురువారం ఆవుల భాస్కర్ రెడ్డి సేవా సమితి లో గురువారం జరిగిన కార్యక్రమంలో మృతుని తల్లిదండ్రులైన నరసింహారెడ్డి, లీలావతి దంపతులకు గౌరవ అధ్యక్షులు టీఎంసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రూ. లక్ష నగదు ఆర్థిక సాయం అందించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయ వాది నీలకంఠేశ్వరం, ప్రజ్ఞా విద్యా సంస్థల అధినేత ప్రజ్ఞ నరసింహారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, గ్యాస్ పుల్లయ్య, సోముల శ్రీనివాసరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వ పాలనలో నడవడం కూడా నేరమేనా..!

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : టీడీపీ అధినేత కు మద్దతు గా, భువనేశ్వరికి సంఘీభావంగా నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజక వర్గం, చిన్నదేవాలాపురం గ్రామ టిడిపి కార్యకర్త నారాయణ శాంతియుత పాదయాత్ర చేపట్టారని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న వృద్ధ టిడిపి కార్యకర్త నారాయణను వినుకొండ నియోజకవర్గం, వితంరాజు పల్లి వద్ద అడ్డుకుని ముఖంపై పైశాచికంగా విరుచుకుపడి ముఖం చిద్రం అయ్యేలా,దంతాలు ఊడెలా వైసీపీ మూకలు దాడి చేశారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అరాచకాలకు, అవినీతికి వ్యతిరేకంగా నోరు తెరిస్తే అక్రమ కేసులు, అరెస్టు నడిస్తే దాడులు చేస్తున్నారన్నారు. వైసీపీ పాలన ప్రజాస్వామ్యం అపహాస్యం గా మారింది. వైసీపీ మూకలకు చట్టం చుట్టం గాను, పోలీసులు సేవకులు గా మారారన్నారు. నిరసనల్లో క్యాండిల్ వెలిగించే టిడిపి కార్యకర్త లపై హత్యా ప్రయత్నం కేసులు నమోదు చేస్తున్న పోలీసులు హత్యా ప్రయత్నం చేస్తున్న వైసీపీ మూకలపై చర్యలు ఎందుకు తీసుకోరన్నారు. పోలీసులకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా నారాయణ పై దాడికి తెగబడిన వైసీపీ మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని, హత్యా ప్రయత్నం కేసులు నమోదు చేయాలన్నారు.

పాదయాత్ర పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - వెలుగోడు : ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకై ఈనెల 7న అలంపూర్ నుండి చేపడుతున్న మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర పోస్టర్ ను వెలుగోడు ఎస్సి కాలనీలో విడుదల చేయడం జరిగింది. ఎం.ఎస్.పి జిల్లా కార్యదర్శి వాదం నాగ శేషులు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకై మందకృష్ణ మాదిగ చేపడుతున్న మాదిగల విశ్వరూప మహా పాదయాత్రకు లక్షలాదిగా ఎంఆర్పీఎస్, ఎమ్మారెస్, విహెచ్ పిఎస్, ఎంఎస్ఎఫ్ , బేడ బుడగజంగాలు తదితర అనుబంధ సంఘాలన్నీ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. బేడ బుడగ జంగాల అధ్యక్షుడు చిత్తారి మల్లికార్జున, విహెచ్ పీఎస్ అధ్యక్షుడు రావుఫ్, చిత్తారి కాంతారావు, మోతె ఈశ్వర్, ఇప్ప శ్రీరాములు, రహంతుల్లా, పుల్లంరాజు, రామాంజనేయులు, చిన్న పుల్లయ్య, నాగ మద్దిలేటి, ఓబులేసు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు మరియు మాదిగ సంఘం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల జిల్లాలో త్వరలో ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల పరికరాల నమూనాలను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు పరిశీలించారు. గురువారం కలెక్టరేట్ చాంబర్లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించి క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, కోకో క్రీడలకు సంబంధించిన పరికరాలను పరిశీలించారు. త్వరలో ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించిన క్రీడా పరికారాలను జిల్లాలోని 410 గ్రామ సచివాలయాలకు, 106 వార్డు సచివాలయాలకు పంపిణీ చేయాలని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకుడు రాజును కలెక్టర్ ఆదేశించారు.

వృద్ధులకు ఆర్థిక సహాయం

రిటైర్డ్ గ్రంథాల అధికారి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పల్లె వీరమ్మ భర్త పల్లె పెద్ద జమాల్ రెడ్డి గారి జ్ఞాపకార్థం మండల కేంద్రమైన కోవెలకుంట్లలో వృద్ధులకు వికలాంగులకు అనాధలకు మానసిక రోగులకు 150 మందికి ఒక్కొక్కరికి రూ.100 చొప్పున ఆర్థిక సహాయాన్ని గ్రంథాల రిటైర్డ్ అధికారి నరసింహారెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 ఐదవ మే నెల నాకు తోచినంత ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం వృద్ధులు వికలాంగులు మానసిక రోగులు మాట్లాడుతూ నరసింహారెడ్డి మాకు ప్రతి నెల ఆర్థిక సహాయాన్ని అందించిన పట్ల సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నట్లు తెలిపారు.

భారత జట్టు ప్రపంచ కప్ గెలవాలి

సీఐ రమేష్ బాబు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : భారత జట్టు ప్రపంచ కప్ గెలవాలని, విజయ పరంపర కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నట్లు పట్టణ సీఐ రమేష్ బాబుఅన్నారు. గురు వారం ఆర్ఆర్ క్రికెట్ అకాడమీ నిర్వాహకులు డాక్టర్ ఏవి రామసుబ్రహ్మణ్యం, సోముల హరిప్రసాద్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ రమేష్ బాబు పాల్గొని కేకు కట్ చేసి భారత్ టీంకు బెస్ట్ ఆఫ్ తెలిపారు . అనంతరం సిఐ రమేష్ బాబు మాట్లాడుతూ స్వదేశంలో గురువారం నుంచి క్రికెట్ వరల్డ్ కప్ ప్రారంభమవుతుండడంతో భారత జట్టు ఫైనల్ చేరుకొని వరల్డ్ కప్ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ అకాడమీ కోచ్ సుబ్బరాయుడు, డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి, అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష, ఇన్నర్ వీల్ మాజీ అధ్యక్షులు కృష్ణవేణి ప్రియ, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు హరీష్ బాబు, శబరిష్ సత్యం, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల పట్టణం 12వ వార్డు రాజ్ థియేటర్ సమీపంలో ఎంపీ నిధుల నుండి 10లక్షల రూపాయలతో సీసీ డ్రైన్, కల్వర్ట్ ను గురువారం ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాష, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాం సుందర్ లాల్, వార్డు వైసీపీ ఇంచార్జి కైపా గోపాల్రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ నంద్యాల పట్టణం జిల్లా కేంద్రంగా మారిన తర్వాత పట్టణం శరవేగంగా అభివృద్ధి జరుగుతుందని, పట్టణ ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు వైసీపీ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 06, అక్టోబర్ 2023

కరువు జిల్లాగా ప్రకటించాలంటూ ఎమ్మెల్యేకి వినతి- సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించే విధంగా ప్రభుత్వం వత్తిడి తీసుకురావాలని కోరుతూ సీపీఐ నాయకులు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌కు గురువారం వినతిపత్రం అందచేశారు. సీపీఐ,ఏపీ రైతు సంఘం జిల్లా సమితి పిలుపుమేరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినట్లు సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర సహాయకార్యదర్యదర్శులు మహేష్, డి.శ్రీనివాసరావు,నగర కార్యవర్గ సభ్యులు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, దప్పుబద్రి, అన్వర్‌భాష, రామాంజనేయులు, శ్రీకాంత్, డి హెచ్‌పిఎస్ నగర అధ్యక్షులు కుమార్, గౌస్ మరి కొంత మంది నాయకులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు కురవని కారణంగా రైతులు వేసిన ప్రధాన పంటలైన పత్తి, వేరుశనగ, కంది, ఆముదము, జొన్న, కొర్ర మొదలైన పంటలన్నీ లక్షలాది హెక్టార్లలో సాగు చేశారని వర్షాలులేని కారణంగా మొలక దశలోనే పంటలు వాడిపోయి ఎండిపోవడం జరిగిందన్నారు. పంటలు సాగు చేయడానికి బ్యాంకుల్లో, ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు చేసి రైతులు అప్పులలో తీవ్రంగా కూరుకుపోయినారని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, సేద్యపు ఖర్చులు, కోసం రైతులు పెట్టిన పెట్టుబడులు చిల్లిగవ్వ చేతికి రాకపోవడంతో నిరాశ నిస్పృహలతో ఆందోళన చెందుతున్నారన్నారు.జిల్లాలో ఇప్పటికే అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు.తక్షణమే రైతులని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పంట వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రతి వేరుశనగ, ఆముదము కంది, జొన్న, పంటలకు ఎకరాకు రూ.40 వేల పంట నష్టపరిహారం ఇవ్వాలని, ఉల్లి, మిర్చి, ఉద్యాన పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని ,పశుగ్రాసం పంపిణీ చేయాలని, ప్రజలు రైతులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు మొదలు పెట్టాలని దీనికోసం ప్రభుత్వంపై ఒత్తిడిచేసి కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించ దానికి కోసం కృషి చేయాలని ఎమ్మెల్ హాఫీజ్ ఖాన్‌కి వివరించడం జరిగింది.జిల్లాలో నెలకొన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కామ్రేడ్ పెద్ద మాదన్న స్తూపం ఆవిష్కరణ

గ్రామపుర వీధుల్లో సీపీఐ ర్యాలీ

సీపీఐ కుటుంబానికి అండగా ఉంటుంది

విశాలాంధ్ర– క్రిష్ణగిరి : కామ్రేడ్ పెద్ద మాదన్న ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని బోయ బొంతిరాళ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్థూపమును రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, నబి రసూల్, రాజాసాహెబ్, ఖలీల్‌భాష, రవిమోహన్, రఫీసాహెబ్, సీపీఐ కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. అక్కడి నుంచి గ్రామ పురవీధుల గుండా ర్యాలీతో వెళ్లి బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ పెద్ద మాదన్న కుటుంబం గ్రామంలో సీపీఐ బలోపేతానికి ఎనలేనిసేవ చేస్తున్నా రన్నారు. సమీప గ్రామాలైన కటారికొండ, రామదుర్గం మారెళ్ళ, డోన్, లింగమనేనిదొడ్డి వంటి ప్రాంతాల్లోని సీపీఐ నాయకులతో కలసి బోయబంతిరాళ్ళ గ్రామంలో సీపీఐశాఖ ఉండాలని పాటుపడిన వ్యక్తులలో ఒకడు కామ్రేడ్ పెద్ద మాదన్న అన్నారు. భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలలో సైనికుల పనిచేశాడన్నారు.సీపీఐ అనుబంధ సంఘాల కార్య క్రమాల్లో చురుకుగా పాల్గొని పనిచేసేవాడన్నారు.కామ్రేడ్ పెద్ద మాదన్న కుటుంబానికి ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు. కామ్రేడ్ పెద్ద మాదన్న కుటుంబాన్ని ఓర్వలేక గతేదాది గ్రామంలోకొంతమంది వైసీపీ నాయకులు దాడి చేశారు. ఈదాడిలో గాయపడిన ఆయన కోలుకోలేక ఆస్పత్రిలో మరణించాడన్నారు.సీపీఐ ఎప్పుడు కూడా దాడులకు పాల్పడదని, పేదలపక్షాన ఉండి పోరాటాలు చేసేందుకు ముందుంటుందని గుర్తు చేశారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే వాటిపైన పోరాటం చేసేదే సీపీఐయే అన్నారు.పార్టీలో పని చేసే వారంతా ఆధిపత్యం, లబ్ధి, ధనం కోసమో పనిచేయడం లేదని, కేవలం పార్టీ సిద్ధాంతాలతో ముందుకెళతారన్నారు. తమ నాయకులు, కార్యకర్తలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. సీపీఐ నాయకులు వరద రాజులు, వాసు, విజయ్, నరసింహులు, ప్రభాకర్, పరమేశ్వర్ రెడ్డి, మహబూబ్‌బాష, అనసూయమ్మ, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్య లు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

విశాలాంధ్ర– పత్తికొండ: కోర్టులో దాఖలు చేసే ప్రతి పిటీషన్‌పై రూ.20 రూపాయల స్టాంపులు వేయాలని ఏపీ బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం పత్తికొండలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈసందర్భంగా బార్‌అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.కృష్ణయ్య, ప్రధానకార్యదర్శి బి.రంగస్వామి మాట్లాడుతూ రాష్ట్ర బార్ అసోసియేషన్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కర్ణాటక రాష్ట్రంలో వెల్ఫేర్ స్టాంపు రూ.30రూపాయలు ఉండగా ఏపీలో మా త్రం వంద రూపాయలకు పెంచారన్నారు. ఇప్పుడు మళ్లీ పిటిషన్ల పై వేసే స్టాంపులను 20 రూపాయలకు పెంచడం సరైంది కాదని, దీనివల్ల న్యాయవాదులపై భారం పడుతుందన్నారు. బార్ అసోసియేషన్ల అభిప్రాయాలు తీసుకోకుండానే, రాష్ట్ర కమిటీ ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకోవడం తగదన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రెండు రోజులు పాటు విధులు బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు ఎల్లారెడ్డి, గోపాల్‌రెడ్డి, మైరాముడు, సత్య నారాయణ, సురేంద్ర, రవిప్రకాష్, నరసింహయ్య, బాల భాష, మహేష్, ప్రసాద్‌బాబు, మధుబాబు, దామోదరచారి, అరుణ్, రవికుమార్ పాల్గొన్నారు.

పాలక ప్రభుత్వాలు తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ

విశాలాంధ్ర : కోడుమూరు : కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులు,ప్రజలను ఆర్థికంగా ఆదుకో వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక ఎంపీపీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి బి రాజు, పట్టణ కార్యదర్శిఎ.రాముడు,ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి డి.శేషుకుమార్, రైతు సంఘం కార్యదర్శి జి రాజులు రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు ఎమ్మెల్యే సుధాకర్‌తో మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని దాదాపు అన్ని నియోజకవర్గాలలో కరువు విలయ తాండవం చేస్తుందని, ప్రభుత్వం ఇంతవరకు కరువు నివారణ చర్యలు చేపట్టడం లేదన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు వేసిన ప్రధాన పంటలైన పత్తి, వేరుసెనగ, కంది, ఆముదం, జొన్న, కొర్ర మొదలైన పంటలు లక్షలాదిహెక్టార్లలో వర్షాలు లేక మొలక దశలోనే అన్ని పంటలు ఎండిపోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా పంటలు సాగు చేసుకోవడానికిబ్యాంకుల్లో తీసుకున్న రుణాలు, ప్రైవేట్ వ్యక్తుల దగ్గర తీసుకున్న అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి, రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, సేద్యపు ఖర్చుల కోసం పెట్టిన పెట్టుబడులు చేతికి రాకపోవడంతో, నిరాశ, నిస్పృహలతో రైతులందరూ ఆందోళన చెందుతున్నారన్నారు.ఇప్పటికే రైతులు చాలామంది భయాందోళనతో ఆత్మహత్యలకు పాల్పడ్డారని, తక్షణమే రైతులను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని చెప్పారు.రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను రద్దు చేయాలని, కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి,కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. నష్టపోయిన ప్రతి పంటకు ఎకరాకు రూ.40వేల చొప్పున పంట నష్టపరిహారమివ్వాలని డిమాండ్ చేశారు. రైతులు, కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా, అన్ని గ్రామాలలో ఉపాధి పనులు కల్పించాలనిఎమ్మెల్యేకి వివరించారు.ఈవిషయంపై స్పందించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్య పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానన్నారు.ఈకార్యక్రమంలో నేతలు మాజీ ఎంపీటీసీ బి.మునిస్వామి, మద్దిలేటి, కౌలుట్ల తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ:మాదిగల విశ్వరూప మహాపాదయాత్రను జయప్రదం చేయాలని మహాజన సోషలిస్టుపార్టీ జిల్లా కన్వీనర్ సుభాష్‌చంద్ర, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు ఈశ్వరయ్యలు పిలుపు నిచ్చారు. గురువారం ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ ఆవరణంలో మహాపాదయాత్ర గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఈనెల 7న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అలంపూర్ నుండి తలపెట్టిన మహా పాదయాత్రలో మాదిగ సోదర, సోదరీమణులు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుపాల్, రాముడు, రవి కుమార్, మైకేల్, శీను, రాజ్ కుమార్, ధనుష్, మహిళా నాయకురాళ్లు విజయ కుమారి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం పూర్తి చేయాల్సిదే

విశాలాంధ్ర–ఎమ్మిగనూరు: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్), భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) దశాబ్దాకారంగా పెండింగ్‌లోని రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణాన్ని పూర్తిచేసి 40వేల ఎకరాలకు సాగు నీరు అందించి ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణానికి దశలవారీగా పోరాటాలకు సిద్ధం కావాలని స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) జిల్లా ఉపాధ్యక్షులు పి పంపన్న గౌడ్,భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, సీపీఐ నాయకులు భాస్కర్ యాదవ్, పాల్గొని మాట్లాడుతూ మంత్రాలయం ఎమ్మిగనూరు నియోజకవర్గాలు అత్యంత వెనుకబడిన నియోజకవర్గాలని, ఆ నియోజకవర్గాలలో నిత్యం కరువు,వలసలు తాండవం చేస్తున్నాయని, కరువుకు నిలయంగా ఉన్న నియోజకవర్గాలకు 4 టీఎంసీ ఉపయోగం గల ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం పూర్తిచేస్తే మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాలకు సంబంధించి 40వేల ఎకరాలకు సాగునీరు వందలాది గ్రామాలకు తాగునీరు అందించే కల్పవల్లి ఆర్డీఎస్ అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణానికి రూ1985.42 కోట్లతో అంచన వ్యయంతో నాగార్జున కన్స్ట్రక్షన్స్ అప్పగించడం జరిగిందని, కుడి కాలువ నిర్మాణాన్ని కి సుమారు 13 కోట్ల విలువైన పనులు చేయడం జరిగిందని,ఆ పనులకు వైసీపీ ప్రభుత్వం పైసాకూడా చెల్లించలేదని దీంతో వారు పనులు నిలుపుదల చేసి అర్ధాంతరంగా వెళ్లిపోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మెరుగైన నష్టపరియాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని, భూసేకరణ ప్రాజెక్టు నిర్మాణం కొరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఒక్క పైసా కూడా నిధులు విడుదల చేయకపోవడం దారుణమని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి సాగునీరు ప్రాజెక్టులపై ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. కేవలం మా ప్రభుత్వం రైతులకు మేలు చేసే ప్రభుత్వం అంటూ మాయమాటలతో రైతులను మోసం చేయడం తప్పా మరొకటి కాదన్నారు. కుడికాలువ నిర్మాణానికి సీపీఐ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.సమావేశంలో రైతు సంఘం జిల్లాసమితి సభ్యులు భేటీ.చిన్నన్న, మల్లికార్జున గౌడ్, నరసింహులు,సుంకన్న తదితరులు పాల్గొన్నారు

నేడు ఆలూరులో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర –కర్నూలు : నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో శుక్రవారం జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలూరు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 నుంచి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి సమస్యల వినతులు స్వీకరిస్తామని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

విద్యుత్ కోతలు ఎత్తివేయాలి

విశాలాంధ్ర – పెద్దకడబూరు : విద్యుత్ కోతలు ఎత్తి వేయాలని గురువారం పెద్దకడబూరులోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా రైతు సంఘం తాలూకా కార్యదర్శి మబ్బు అంజినయ్య మాట్లాడుతూ రైతులకు అందిచాల్సిన 9 గంటల విద్యుత్ సరఫరాలో కోతలు విధించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.దీంతో రైతులు సాగు చేసినపంటలు ఎడిడిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు పగలే 9 గంటలు విద్యుత్ అందిస్తామన్న ప్రభుత్వ ప్రకటన కాగితాలకే పరిమితమయిందని దుయ్యబట్టారు. నాయకులు వీరేష్, బాబు, అయ్యప్ప, రాఘవేంద్ర, అల్లీసాబ్, నరసప్ప, రైతులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే దర్గాలో ప్రార్థనలు

విశాలాంధ్ర –హెరాళగుంద : స్కిల్‌డెవలప్మెంట్ స్కాంలో రాజమహేంద్రవరం జైలులో ఉన్న మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల కావాలంటు గురువారం ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ దర్గాలకు జాతరలు సమర్పించి మొక్కుబడి చల్లించి ప్రత్యేక ఫాతిహాలు చదివించారు.టీడీపీ నాయకులు కోట్ల సుజామ్మకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతించారు. సుజాతమ్మ వెంట నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలు హాజరయ్యారు.

డ్రైవర్ నిజాయితీ అభినందనీయం

విశాలాంధ్ర–ఎమ్మిగనూరు: బుధవారం 5 గంటల బళ్లారి సర్వీసు చేస్తుండగా సి.బెలగల్ కు చెందిన రామాంజనేయులు తన బ్యాగును బస్సులోనే మర్చిపోయాడు. బస్సు దిగిన తర్వాత చూసుకుంటే తన బ్యాగు కనపడలేదు. వెంటనే ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ బి అమర్నాథ్‌కు తెలపడంతో డిఎం ఆ బస్సు డ్రైవర్‌ను అప్రమత్తం చేయడంతో ఆబ్యాగును కెఎస్ వాసులు తీసుకొని అనంతరం డిపో క్లర్క్‌కు అందజేశారు. అందులో రూ.32 వేల నగదు, బ్యాంక్ గుర్తింపుకార్డు ఇతర వస్తువులు డిపోమేనేజర్ చేతుల మీదుగా పంపాపతి సూపరింటెండెంట్ పర్సనల్ కుమార్ డిపో అకౌంటెంట్ నాగరాజు డిపో అసిస్టెంట్ మేనే జరు సమక్షంలో రామాంజనేయులుకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్,డ్రైవర్ కేఎస్ వాసులకు రామాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు, డిపోలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వంపయ్య, సూపరింటెండెంట్ పర్సనల్ పంపాపతి గారు అకౌంటెంట్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండంగా ఉంటాం

విశాలాంధ్ర – హెరాలగుంద : మండలంలోని ఎల్లార్తిలో గురువారం గుండెపోటుతో మృతి చెందిన గృహ సారథి కురువ శివ శంకర్ కుటుంబానికి అండగా ఉంటామని జిల్లా జిసిఎస్ తెర్నేకల్ సురేందర్‌రెడ్డి అన్నారు. మృతుని భార్య హనుమంతమ్మకు గురువారం రూ.5వేల నగదు అందించారు. అధైర్య పడవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు పిల్లలకు జగనన్న విద్యాదీవెన కింద చదివించాలని కోరారు. కార్య క్రమంలో అశోక్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శేషాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయుసి జిల్లా కార్యదర్శిగా...

విశాలాంధ్ర– పెద్దకడబూరు : ఐఎన్ టీయుసి జిల్లా కమిటీలో పెద్దకడబూరు గ్రామానికి చెందిన ఇద్దరికి స్థానం లభించింది. గురువారం కర్నూలులో ఐఎన్ టీయుసి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బతకన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పెద్దకడబూరుకు చెందిన బొగ్గుల పరమేష్ ఐఎన్ టీయుసి జిల్లా కార్యదర్శిగా, బొగ్గుల జోసెఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా, మండల అధ్యక్షులుగా దయ్యాల హజీజ్ ఎంపికయ్యారు. ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను జిల్లా అధ్యక్షులు బతకన్న అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుడిసె నర్సింహులు, నాయకులు తిక్కన్న, నాగరాజు, ఫిలిప్, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర – క్రిష్ణగిరి : పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశమని కర్నూలు డిఎం హెచ్వో రామగిడ్డయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని టి.గోకుల పాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు డిఎంఎం హెచ్ఓ పాల్గొని మెడికల్ క్యాంపు ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించాడన్నారు. గ్రామాల్లో ప్రజలు అనారోగ్యంగా ఉన్నప్పుడు డబ్బులు ఖర్చు చేసి వై ద్యం చేయించుకోవాలంటే ఎంతో ఇబ్బందన్నారు. ప్రతి గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి రోగులకు వైద్య చికిత్సలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజల అవసరాలను గుర్తించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో బాధ్యతతో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నాడు అన్నారు. ఈ మెడికల్ క్యాంపులో రక్తపరీక్షలు, బిపి, ఈసిజి నిర్వహించారు. దీర్ఘకాలిక రోగాలు ఉన్నట్లయితే కర్నూల్ వైద్యశాలకు రెఫర్ చేస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో 300 ఓపీలు వచ్చాయి అందులో కొంతమందిని కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్, గైనకాలజిస్ట్ డాక్టర్ రాధమ్మ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వరప్రసాద్, క్రిష్ణగిరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్ స్టాఫ్ నర్స్, వెల్త్ అసిస్టెంట్లు ల్యాబ్ టెక్నీషియన్ ఏఎన్ఎంలు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర – చిప్పగిరి: కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం ఆలూరు నియోజకవర్గ మండల కేంద్రమైన చిప్పగిరి లోనే ఆయన స్వగృహమునందు పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశ, రాష్ట్ర ప్రభుత్వాలలో ఎవరి స్వార్థం వాళ్లు చూసుకుంటున్నారు తప్ప సామాన్య ప్రజల కష్టాలు ఏంమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రజలు మంచినీటి సమస్యతో అష్ట కష్టాలు పడుతూ గొంతులు తడుపుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. భారతదేశంలో ఇండియా కూటమికి దేశ ప్రజలు జేజేలు పలుకుతున్నారని, రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 356 పార్లమెంట్ స్థానాలను గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమం లో చిప్పగిరి మండలం అధ్యక్షులు దేగల హాల్ మంజునాథ్, కరెంటు గోవిందు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు జిలాన్ భాష, చిప్పగిరి పులికొండ, మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు కాజీపురం రాంబాబు, చిప్పగిరి మండల యువ నాయకులు వినోద్ కుమార్, వీరాంజనేయులు, నగరడోన శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఇటు పరీక్షలు-అటు ఎడ్ల ప్రదర్శన పోటీలు

విశాలాంధ్ర –గోనెగండ్ల: మండల కేంద్రమైన గోనెగండ్లలోని చింతాలముని నల్లారెడ్డిస్వామి వారి దశమి మహోత్సవం సందర్భంగా వృషభరాజముల బండలాగుడు పోటీలు గురువారం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ప్రారంభించారు. ఎద్దుల బండ్లలాగుడు పోటీలు నిర్వహించాడానికి ఉన్నత పాఠశాలలో ఎలాంటి అనుమతులు లేవు.అయితే ట్రాక్టర్ యూనియన్ నాయకులు అధికారపార్టీకి చెందిన వారు కావడంతో అనుమతులు వర్తించవు.సామన్య ప్రజలకు అనుమతులు వర్తిస్తాయి.మరోపక్క విద్యార్థులకు పరీక్షలు, తరగతులు జరుగుతున్నాయి. ఈ పోటీలతో విద్యార్థులు తీవ్రఇబ్బంది పడుతున్నారు. సంబంధింత అధికారులు స్పందిం చి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉచితంగా వైద్య సేవలు అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర– పెద్దకడబూరు : గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని హనుమాపురం సర్పంచ్ పూజారి ఇందిర, ఈరన్న ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమాజంలోని అన్ని వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఆయా సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా అక్క చెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్నారని తెలిపారు. అలాగే పేదలు పట్టణాలకు వెళ్లకుండానే ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం ద్వారా ఇంటి వద్దకే వైద్యులు వచ్చి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు విషయంలో చట్టం తన పని తాను చేస్తుందని, బాబు తప్పు చేశాడు కాబట్టే జైలుకు వెళ్లారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, జెడ్పీటీసీ జాము రాజేశ్వరి,రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, సచివాలయ జేసీసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, విజేయేంద్రరెడ్డి, కోతి పెద్దయ్య, బాలు, యల్లప్ప, ముక్కరన్న, అర్లప్ప, తహసీల్దార్ వీరేంద్రగౌడ్, ఎంపీడీఓ ప్రభాకర్,ఏఓ వరప్రసాద్, ఎంఈఓ రామమూర్తి, ఈఓఆర్డీ జనార్ధన్, ఏఈ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు షాదిక్ బాషా, అయ్యపు రెడ్డి, వీఆర్వో విక్రమ్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

8న సీరియల్ జాబిల్లి కోసం ప్రారంభం

విశాలాంధ్ర –కర్నూలు : జీ తెలుగులో ఇదివరకెన్నడూ లేని విధంగా సరికొత్త కాన్సెప్ట్ టెలివిజన్ రంగంలో విప్లవాత్మక మార్పు కు శ్రీకారం చుట్టబోతోంది. తెలుగుభాష, సంస్కృతి సంప్రదాయాలను బోధిస్తూనే కడుపుబ్బా నవ్వించేందుకు 'తెలుగు మీడియం ఐస్కూల్' అనే విభిన్నమైన నాన్ ఫిక్షపో షోతో మీ ముందుకు రాబోతోంది. అంతేకాదు, పుట్టుకతోనే కష్టాల పాలైన ఓ యువరాణి కథతో జాబిల్లికోసం ఆకాశమల్లె అనే సరికొత్త సీరియల్ని కూడా అందిస్తోంది. బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ ముఖ్య అతిథిగా ప్రారంభం కానున్న తెలుగు మీడియం ఐస్కూల్ ఈనెల 8నుంచి ఆదివారం రాత్రి 9కి, జాబిల్లి కోసం ఆకాశమల్లె ఈనెల 9 సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2కు, పారంభం కానున్నది.

నూతన వంగడాలపై మొగ్గు చూపాలి

విశాలాంధ్ర – వెల్దుర్తి రూరల్ : రైతులు వారు సాగుచేసుకునే పాత పద్ధతులకు స్వస్తిపలికి నూతన వంగడాలపై దృష్టి సారించి మంచి దిగుబడులను సాధించుకోవాలని పత్తికొండ సహాయ వ్యవసాయ సంచాలకులు మోహన్ విజయ్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రామళ్ళకోటలో వేరుశనగలో పొలంబడి సాగు చేసిన నూతన వేరుశనగ వంగడాలయిన టిసిజిసి 1694, కదిరి ఆరురకాలను పరిశీలించారు. అనంతరం రైతులకు నూతన వంగడాలపైఅవగాహన కల్పించారు. అనంతరం రైతులకు వేరుశనగ చిరుసంచులను పంపిణీ చేశారు.రామళ్ళకోట సర్పంచ్ నిర్మలమ్మ, మండల వ్యవసాయశాఖ అధికారి ఆర్.అక్బర్‌భాష, రైతు భరోసా సిబ్బంది సాంబశివుడు, రైతులు పాల్గొన్నారు.

బ్రిజేష్ ట్రిబ్యునల్ కేటాయింపులకు చట్టబద్ధత కల్పించాలి

విశాలాంధ్ర –ఆదోని రూరల్ : బ్రిజేష్ ట్రిబ్యునల్ పాత కేటాయింపులకు చట్టబద్ధత కల్పించి, కొత్త కేటాయింపుల్లో రాయలసీమకు 400 టీఎంసీలు కేటాయించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆర్పిసి పొలిటికల్ ఆర్గనైజర్ రాజన్న గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 65శాతండిపెండబులిటీతో బ్రిజేష్ ట్రిబ్యునల్ రాయలసీమ లోని కొన్ని ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు జరిపిందని దానిలో భాగమే రాజోలిబండ కుడి కాలువకు 4 టీఎంసీలు, గుండ్రేవులకు 17 టీఎంసీలు ఉన్నాయని గుర్తు చేశారు. వీటికి చట్ట బద్ధత కల్పించే విషయంలో ఇదే ట్రిబ్యునల్‌పై కోర్టుల్లో కేసులు నడుస్తుంటే తగవును ఇలాగే వదిలేసి మళ్ళీ రాయలసీమకు సమాధి చేయడం కోసం కొత్తమాట మాట్లాడటం కేంద్రానికి సబబు కాదన్నారు. ఆర్డీఎస్ పనులు ప్రారంభించి పునాదులు తవ్వి వదిలేయడంతో సమాధుల్లా దర్శనమిస్తున్నా యని ఆగ్రహ వ్యక్తంచేశారు.గుండ్రేవుల గురించి ఇప్పటి వరకు ఆలోచనే లేదని అభిప్రాయ వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు నిర్మించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏమి ఎరుగనట్లు వ్యవహరిస్తుందని, ఎప్పటి నుండో రాయలసీమలో ఉన్న సంఘాలు నీటి కేటాయింపులపై వినతులు అందజేస్తున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.వేదవతిని మూలకు నెట్టి, ఆర్డీఎస్ కుడికాలువకు సమాధికట్టి, గుండ్రేవులకు పంగనామం పెడుతూ మొత్తానికి రాయలసీమనే ఉనికిలో లేకుండా చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను అందరూ తిప్పికొట్టాలని సూచించారు. రాయలసీమలో ఉన్న ప్రజాప్రతినిదులు కలిసికట్టుగా సీమ ప్రాజెక్టులపై కేంద్రం దగ్గరకు ప్రతినిధి బృందంగా వెళ్లి ఆకాంక్షలను కేంద్రానికి తెలపాలని కోరారు. నీటి కేటాయింపులపై అవగాహన కల్పించడం కోసం ఈనెల 10న కర్నూలు పశ్చిమ ప్రాంతంలో అన్ని సంఘాలను కలుపుకొని అవగాహన యాత్ర నిర్వహిస్తామని తెలిపారు.